Hyderabad Mirror

# మార్కెట్లోకి స్మార్ట్ సంచయ్ ప్లాన్

హైదరాబాద్, సెప్టెంబర్ 12 : స్మార్ట్ సొల్యూషన్స్ పేరిట కస్టమర్లకు ఎప్పటికప్పుడు వారి అవసరాలకు తగ్గట్లుగా నూతన ప్లాన్‌లను ప్రవేశపెడుతున్న కెనరా హెచ్ఎస్‌బీసీ ఓరియెంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తాజాగా 'స్మార్ట్ సంచయ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. సంప్రదాయక గ్రూప్ ప్రొటెక్షన్ కమ్ సేవింగ్స్ ప్రొడక్ట్ ఇది. ప్రారంభంలో ఇది కెనరా బ్యాంక్, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, ప్రగతి గ్రామీణ బ్యాంక్, శ్రేయాస్ గ్రామీణ బ్యాంక్, సౌత్ మలబార్ గ్రామీణ బ్యాంక్‌లలో కూడా లభ్యమవుతుంది. ఖాతా తెరిచిన నూతన డిపాజిటర్లు కూడా ఈ ప్రోడక్ట్‌ను ఎంచుకోవచ్చు. ప్రస్తుత కస్టమర్లు పేరు నమోదు చేయించుకుంటే సరిపోతుంది. ఈ ప్లాన్ జీవిత బీమాను దాంతో పాటుగా ప్రమాద సురక్షితను ఫిక్స్‌డ్ రిటర్న్స్‌తో అందిస్తుంది. మెచ్యూరిటీ బెనిఫిట్ ఫిక్స్‌డ్‌గా, ఇన్వెస్ట్ చేసిన ప్రీమియంలపై 4 శాతానికి (ప్రస్తుత సేవింగ్స్, వడ్డీరేటు) సమానంగా ఉంటుంది. ఈ ప్రీమియం మొత్తం నేరుగా అకౌంట్ హోల్డర్ అకౌంట్ నుంచి తగ్గించబడుతుంది.